క్లుప్తంగా

తైబజార్ వేలం వాయిదా

మద్దూరు: పట్టణంలో గురువారం జరిగే సంతబజార్, పశువుల సంత వేలం ఈ నెల 22న గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించాల్సిన బహిరంగ వేలం పాటను పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తాత్కాలికంగా వాయిదా వేసినట్లు పంచాయతీ కార్యదర్శి శంకర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 31తో వేలంపాట దక్కించుకున్న వారి గడువు ముగుస్తుంది. అప్పటి నుంచి గ్రామ పంచాయతీ సిబ్బందిచే పశువుల సంత, తైబజార్ నిర్వహిస్తామని పేర్కొన్నారు.

ఉపాధి కూలీలకు అంబలి పంపిణీ



ఊట్కూరు: మండల పరిధిలోని కొత్తపల్లిలో మంగళవారం ఉపాధికూలీలకు గ్రామానికి చెందిన నర్సింహా అనే యువకుడు సొంతఖర్చులతో అంబలి కేంద్రాన్ని ఏర్పాటుచేసి రాగి అంబలిని పంపిణీ చేశాడు. ఆయన మాట్లాడుతూ వేసవి కాలం ఉన్నందున నెలరోజులపాటు రాగి అంబలిని పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రాగి అంబలిని పంపిణీ చేయడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పోషణ్ పక్వాడ్‌పై అవగాహన



మాగనూర్: మండలంలోని కొత్తపల్లిలో అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం పోషణ్ పక్వాడ్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో అంగన్‌వాడీ చిన్నారులు, తల్లిదండ్రులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం సూపర్‌వైజర్ అరుణ మాట్లాడుతూ.. గర్భిణి, బాలింతలు పౌష్టిక ఆహారం పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు, చేపలు తీసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్‌లు ఆయాలు, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత



మక్తల్: పట్టణానికి చెందిన అనంపల్లి విక్రమ్ గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండటంతో మంగళవారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి రూ. 2లక్షల 25వేలు ఎల్‌ఓసీని అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రవికుమార్, కోళ్ల వెంకటేష నూరోద్దీన్, అంజి, గాయిత్రి అనిల్, ఎండీ సలాం, నాగేష్, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓకి వినతి



మక్తల్: పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని సర్పంచ్‌ల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎంపీడీఓ గోవింద్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ.. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయంలోను అధికారులు చేసిన నిర్లక్ష్యానికి బిల్లులు పెండింగ్‌లో ఉందని విన్నవించారు. గ్రామాల్లో అప్పులు చేసిపనులు చేసిన ఫలితం లేకుండా పోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి బిల్లును వెంటనే చెల్లించాలని వారు కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు ప్రతాప్ రెడ్డి, గడ్డం రమేష్, కుర్వ హన్మంతు, శ్రీనివాస్‌గౌడ్, వెంకటేష్‌గౌడ్ పాల్గొన్నారు.

క్రీడాకారులకు సన్మానం

మౌంటెన్ సైక్లింగ్ రేస్ పోటీలో రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మంగళవారం పట్టణంలోని పోలీస్ కార్యాలయం వద్ద క్రీడాకారులకు సీఐ చంద్రశేఖర్ సన్మానించారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు చాతుర్య, వినయ్, అక్షర, చక్రవర్తి, మహేశ్వరి, అబ్దుల్ రహెమాన్, ప్రతిభ కనబర్చిన బాలబాలికలను అభినందించారు. కమిషనర్ బోగేశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శి విశ్రాంతి పీఈటీ గోపాలం, పీఈటీలు అంబ్రేష్, దామోదర్, రమేష్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వైద్యశిబిరం

ఆత్మకూర్: పట్టణంలో మంగళవారం నిర్వహించిన కంటి వైద్య శిబిరం విజయవంతమైందని తిప్పుడంపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ శరత్‌కుమార్ తెలిపారు. కందూరు రాంరెడ్డి కంటి వైద్యశాల ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో 50 మంది రోగులను పరీక్షించి 28 మందిని ఆపరేషన్ల కోసం ఎంపిక చేసి మహబూబ్‌నగర్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వైద్యులు హరినాథ్, హెల్త్‌సూపర్‌వైజర్ సురేందర్‌గౌడ్, రెడ్‌క్రాస్ జిల్లా వైస్ చైర్మన్ కలాంపాష, మహ్మద్‌ఖాజ, వైద్యసిబ్బంది తదితరులు ఉన్నారు.

సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

- ప్రజలకు అందుబాటులో ఉండాలి
- సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ నర్సప్ప



హాజరైన సభ్యులు, అధికారులు



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ నర్సప్ప

దామరగిద్ద: గ్రామాల్లో ప్రత్యేక అధికారులు గ్రామ పంచాయతీ అధికారులు సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదని ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాలని ఎంపీపీ నర్సప్ప, ఎంపీడీఓ శ్రీధర్ అన్నారు. మంగళవారం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో వారు మాట్లాడారు.. వేసవి సమీపించడంతో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాపన్‌పల్లి గ్రామంలో వాల్ ఏర్పాటుచేసి నీటి సరఫరా జరిగేలా చూడాలని ఎంపీటీసీ సభ్యురాలు లక్ష్మీచంద్రశేఖర్ ఏఈ దృష్టికి తీసుకొచ్చారు. ఉపాధిహామీ పథకంలో చేపట్టనున్న ఉపాధి పనులను జాబ్‌కార్డ్‌దారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కూలీలకు డబ్బులు అందాలంటే బ్యాంక్ ఖాతాలకు ఆధార్ లింక్, కేవైసీ అప్‌డేట్ తప్పనిసరిగా ఉండాలని ఏపీఓ జయమ్మ తెలిపారు. వ్యవసాయ, విద్యుత్, ఆరోగ్య, ఐసీడీఎస్, ఐకేపీ, ఉద్యానవన, మిషన్‌భగీరథ పీఆర్, వెటర్నరీ శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జయరాం, వింగ్ అధ్యక్షుడు ఈదప్ప, వైస్ ఎంపీపీ దామోదర్‌రెడ్డి, ఎంపీఈఓ ఉదయ్‌శంకర్, ఆర్ఐ రాములు, ఎంపీటీసీలు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య రాకుండా చూడాలి



పైపులైన్ పరిశీలిస్తున్న డీపీఓ అనిత

కోస్గి: వేసవి కాలం నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని డీపీఓ అనిత సూచించారు. ఈ మేరకు మంగళవారం గుండుమాల్ మండల కేంద్రంలోని పలు కాలనీలో పర్యటించి తాగునీటి సమస్యపై ఆరా తీశారు. గ్రామాల్లో తాగునీటి సమస్యలు రాకుండా పర్యవేక్షణ చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. పైపులైన్లు లీకేజీలు లేకుండా చూసుకోవాలన్నారు. విధులపై నిర్లక్ష్యం వహిస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీపీ మధుకర్‌రావు, ఎంపీఓ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ దీక్ష స్వీకరణ



నారాయణపేట రూరల్: హనుమాన్ దీక్షలతో మోక్షానికి మార్గం లభిస్తుందని గురుస్వామి శరణప్ప అన్నారు. పట్టణంలోని సాయివిజయకాలనీలోని తొట్ల ఆంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ దీక్షాదారులకు మాలలు వేసి దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేక, అర్చన, మంగళహారతి కార్యక్రమాలు నిర్వహించారు. 21రోజులపాటు దీక్షలు చేసి ఈ నెల 28న దీక్షా విరమణ చేస్తారని చెప్పారు. కార్యక్రమంలో అఖిల్, మల్లేష్; బాలు, అశోక్ పాల్గొన్నారు.

కల్తీ ఆహారంతో అనారోగ్యం



మాట్లాడుతున్న నిపుణులు ప్రకృతి వనం ప్రసాద్

మక్తల్: ప్రకృతి ఆహారం తీసుకోవడం ద్వారా ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని వ్యవసాయ నిపుణులు ప్రకృతి వనం ప్రసాద్ అన్నారు. మంగళవారం మండలంలోని మంతన్‌గోడ్‌కు చెందిన శశిధర్, రాజశేఖర్ తమ గ్రామంలో ప్రకృతి వ్యవసాయ భోజనశాల ఏర్పాటు చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిన్న వయస్సులో చాలామంది కల్తీ ఆహారం తిని రోగాల బారినపడి చనిపోతున్నారన్నారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులైన వీరు అందరు ఆరోగ్యంగా ఉండాలని, ఊరికి సేవ చేయాలనే ఉద్దేశంతో సుభాష్ పాలేకర్ వ్యవసాయ విధానం ద్వారా పండించిన ఆహారం వ్యాధిగ్రస్తులకు అందించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. అనంతరం భోజనశాల అన్నమయ్య జిల్లా మదనపల్లికి చెందిన ప్రకృతి వ్యవసాయ నిపుణులు ప్రకృతి వనం ప్రసాద్ సందర్శించారు. బీపీ, షుగర్, థైరాయిడ్ వంటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. కార్యక్రమంలో గ్రామస్తులు వెంకటయ్యగౌడ్, వీరేశం, కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎంపీపీపై చర్యలు తీసుకోవాలి



ఊట్కూరు: కోడేరు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో రెండురోజుల క్రితం ఎంపీఓపై దాడిచేసి అవమానపర్చిన ఎంపీపీపై చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ ధనుంజయ్‌గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని మండల పరిషత్ భవనం ఎదుట కార్యాలయ సిబ్బంది నిరసన చేపట్టారు. ఈ మేరకు.. ఆయన మాట్లాడుతూ.. విధులు నిర్వహిస్తున్న ఎంపీఓపై ఎంపీపీ దాడిచేయడం సోచనీయమన్నారు. ప్రజాప్రతినిధులు అధికారులపై దాడులు చేయడంపై ఎంతవరకు సమంజసమని ఆయన ఆరోపించారు. కార్యక్రమంలో ఎంపీఓ రాజు, సూపరిండెంట్ కొండయ్య, శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రైతు నేస్తంతో సందేహాలు నివృత్తి



రైతు నేస్తంలో పాల్గొన్న రైతులు, అధికారులు

మాగనూర్: రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతువేదికల నుంచి రైతులతో వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు నేరుగా మాట్లాడి వారి సందేహాలను తొలగిస్తారని ఇన్‌చార్జి మండల వ్యవసాయ అధికారి సుదర్శన్‌గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు రైతులకు పలు సూచనలు, సలహాలు అందించారు. వీరితోపాటు మరికొందరు రైతుల పంట సాగుపై సందేహాలను నివృత్తి చేసుకున్నారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

25న హోలీ పండుగను జరుపుకోవాలి

నారాయణపేట రూరల్ : పండితుల సూచనల మేరకు హైందవ సోదరులు ఈ నెల 24 ఆదివారం రోజున కామదహనం చేసి 25సోమవారం హోలీ పండుగను జరుపుకోవాలని విశ్వహిందూ పరిషత్ కార్యదర్శి ప్రవీణ్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



నర్వలో పట్టుబడిన ఇసుక ట్రాక్టర్లు

కోస్గి: మండల పరిధిలోని కడంపల్లి వాగునుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఓ ట్రాక్టర్‌ను పట్టుకొని కేసునమోదు చేసినట్లు ఎస్సై శేఖర్‌గౌడ్ తెలిపారు. మంగళవారం తెల్లవారుజామున వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో వెళ్లి చూడగా ట్రాక్టర్ పట్టుబడిందని, ఇసుక రవాణాకు ఎలాంటి అనుమతులు లేకపోవడంతో అక్రమ ఇసుక ట్రాక్టర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించామన్నారు. పట్టుబడిన సంబంధిత ట్రాక్టర్ యజమానిపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నర్వ: ఇసుకను అక్రమంగా తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను మంగళవారం పట్టుకున్నట్లు ఎస్ఐ కురుమయ్య తెలిపారు. మంగళవారం తెల్లవారుజామున 3 గంటలకు ముస్టిపల్లి గ్రామ వాగు నుంచి ఇసుకను తరలిస్తూ పెద్దకడ్మూర్ వైపు వస్తున్న ట్రాక్టర్లను గుర్తించి పట్టుకుని వాటిని స్టేషన్‌కు తరలించామన్నారు. ఇసుకను తరలిస్తున్న వీరిపై కేసునమోదు చేశామన్నారు. అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

శ్రీవారి సేవలో భక్తజన బృందం సభ్యులు

మరికల్: తిరుమల తిరుపతి దేవస్థానంలో వివిధరకాల సేవలు అందించేందుకు మండలంలోని పల్లెగడ్డ, నాగల్‌కడ్మూర్‌కు చెందిన భక్తజన బృందం సభ్యులు మంగళవారం నుంచి శ్రీవారి సన్నిధిలో సేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. వేంకటేశ్వర స్వామి దర్శన నిమిత్తం వచ్చే భక్తుల సౌకర్యం కోసం వారిన్ని క్యూలైన్‌లో ఉంచడం, ప్రసాదం తాయారి, అన్నదాన సత్రంలో సేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.



బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



ఆర్థికసాయం అందిస్తున్న పూర్వ విద్యార్థులు

మద్దూరు: బాల్యమిత్రుడు విద్యుదాఘాతంతో మృతి చెందడంతో ఆ బాధిత కుటుంబానికి మిత్రులందరు కలిసి ఆర్థిక సాయాన్ని మంగళవారం అందజేశారు. మండలంలోని ఉన్నత పాఠశాలలో 2002–03 పదోతరగతి బ్యాచ్ చెందిన మిత్రుడు మండలంలోని ముస్తాపేట్‌కు చెందిన సింగారం రఘుగౌడ్ విద్యుదాఘాతంతో మృతి చెందాడు. కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేక మిత్రులు సాయంగా రూ.33,700లను భార్య అరుణమ్మకు అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నిలువురాళ్ల సంచిక అందజేత



సంచికను అందజేస్తున్న ఎంఈఓ వెంకటయ్య

మక్తల్: మండలంలోని నిలువురాళ్ల మాస సంచికను ఎంఈఓ వెంకటయ్య సంచికను మంగళవారం ఎమ్మార్సీ కార్యాలయం వద్ద అందజేశారు. నిలువురాళ్ల సంచికలో మహనీయుల, జీవిత చరిత్ర, మంచికథలు, వ్యాసలు రచించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీంరెడ్డి, శ్రీనివాసులు, అల్తాప్, సుగుణ, సునీత, పరిమళ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకుపుస్తకాల పంపిణీ

పట్టణంలోని మంగళవారం బీసీకాలనీలో దాత శంసోద్దిన్ సొంత ఖర్చుతో విద్యార్థులకు నోట్ పుస్తకాలు, తాగునీటి కోసం డ్రమ్ అందజేశారు. కార్యక్రమంలో కో– ఆప్షన్ సభ్యుడు శంసోద్దిన్, మొగులప్ప, రహింపటేల్ తదితరులు పాల్గొన్నారు.



బెల్టు దుకాణాలపై పోలీసుల దాడులు

కోస్గి: పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న బెల్టు దుకాణాలపై మంగళవారం పోలీసులు దాడిచేసి కేసులు నమోదు చేసినట్లు ఎస్సై శేఖర్‌గౌడ్ తెలిపారు. పోలేపల్లి, హకీంపేట, ఈజీపూర్ గ్రామాల్లో ఒకేసారి దాడులు చేయగా మద్యం పట్టుబడిందని. సంబంధిత దుకాణ యజమానులపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

మాగనూర్: మండలంలోని పలు బెల్టుషాపులపై ఎస్ఐ అబ్దుల్ ఖాదర్ ఆధ్వర్యంలో ఆకస్మికంగా దాడులు చేసి 48 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. మండలంలోని ఆయా గ్రామాల్లో బెల్టుషాపులపై దాడులు చేయగా ఎక్కువ మొత్తంలో అక్రమ మద్యం గుర్తించామని, బెల్టుషాపు యాజమానులపై ఎక్సైజ్ చట్టం ప్రకారం కేసు నమోదుచేసినట్లు తెలిపారు. అనుమతి లేకుండా బెల్టుషాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఓటుహక్కును వినియోగించుకోవాలి



కోస్గిలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు



మక్తల్‌లో..

కోస్గి: ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం వంటిదని, ప్రజలు తమ ఓటు హక్కును ధైర్యంగా వినియోగించుకోవాలని సీఐ సోమ నర్సయ్య సూచించారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని సమస్యాత్మకమైన ముశ్రీఫా, ముక్తిపాడ్, ముంగిమళ్ల గ్రామాల్లో పోలీసులు, కేంద్ర ప్రత్యేక బలగాలతో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణ కోసమే పోలీసు శాఖ ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తుందని సూచించారు. ఎన్నికల నేపథ్యంలో ప్రజల్లో మనోధైర్యం కల్పించడంతోపాటు ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడమే పోలీసుశాఖ లక్ష్యంగా ఇలాంటి ప్రదర్శనలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ మేరకు ఆయా గ్రామాల్లో ప్రత్యేక పోలీస్ బలగాలతో పురవీధులగుండా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సై శేఖర్‌గౌడ్‌తోపాటు ఆర్‌ఎఎఫ్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మక్తల్: ప్రజలు తమ ఓటుహక్కును ధైర్యంగా వినియోగించుకోవాలని ఎస్ఐ భాగ్యలక్ష్మిరెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని సమస్యాత్మకమైన లింగంపల్లి, దాసర్‌పల్లి, కర్ని గ్రామాల్లో పోలీసులు, కేంద్ర ప్రత్యేక బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణ కోసమే పోలీసు శాఖ ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తుందని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్ జాగిలాలతో విస్తృత తనిఖీలు



రైల్వేస్టేషన్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

కృష్ణ: మండలంలోని పోలీస్‌స్టేషన్ పరిధిలోని రైల్వే స్టేషన్‌ను పోలీస్ జాగిలాలతో ఆకస్మికంగా విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ సురేంద్రబాబు మాట్లాడుతూ.. ఎవరైనా అనుమానిత వ్యక్తులు ఉంటే వెంటనే పోలీసులకు సమాచారమివ్వాలని, డ్రగ్స్ గంజాయి మత్తుపదార్థాలు రవాణా చేసిన సరఫరా చేసిన అలాంటి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అలాగే అనుమానిత వ్యక్తులు ఎవరైనా బ్యాగులు, వాహనాలు గాని జన సామర్థ్యం గల ప్రాంతాల్లో, పబ్లిక్ ప్రదేశాలలో వదిలివేయ బడిన వెంటనే పోలీసులకు సమాచారమివ్వాలని కోరారు. కార్యక్రమంలో బాంబుస్క్వాడ్, పోలీస్ జాగిలాలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆలయ రోడ్డు ఆక్రమణపై చర్యలు తీసుకోవాలి



కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తున్న యువకులు

కోస్గి: పట్టణ శివారులోని పాతర్లగడ్డ ఆంజనేయ స్వామి ఆలయానికి వెళ్లే ప్రధాన రోడ్డును కొందరు వ్యక్తులు ఆక్రమించుకుంటున్నారని, ఈ విషయంలో తగిన చర్యలు తీసుకొని రోడ్డు ఆక్రమణను అడ్డుకోవాలని కోరుతూ మంగళవారం బీజేపీ నాయకులు మున్సిపల్ కమిషనర్ శశిధర్‌కు వినతి పత్రం అందజేశారు. దశాబ్దాలుగా ఉన్న రోడ్డును ఆక్రమించుకొని పాటు కాల్వగుండా కొత్తగా రోడ్డు వేస్తున్నారని, పాటు కాల్వలను పూడ్చివేసి ప్రధాన రోడ్డును ఆక్రమించుకుంటున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయంలో తగిన చర్యలు తీసుకొని రోడ్డు ఆక్రమణను అడ్డుకోవాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో బీజేపీ నాయకులు శ్రీనివాస్, వెంకట్ రాములు, శ్రీకాంత్, నరేష్, కన్నరావు తదితరులు ఉన్నారు.

పని చేయని నిఘా నేత్రాలు



మాగనూర్: మండల కేంద్రంలోని ప్రధాన రోడ్డు వెంబడి ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు గతకొన్ని రోజులుగా పనిచేయడం లేదని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే పలు ప్రాంతంలో వరుస దొంగతనాలతో ప్రజలు హడలిపోతున్నారు. ప్రజల ద్వారా చందాలు వసూలు చేసి మరి ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు ఇలా నిరూపయోగకరంగా మారడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక వైపు జరుగుతున్న దొంగతనాలను దృష్టిలో పెట్టుకుని పోలీసులు వెంటనే సీసీ కెమెరాలకు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..



విజేతలకు బహుమతులు అందిస్తున్న గ్రామస్తులు

నర్వ: మండలంలోని జంగంరెడ్డిపల్లిలో మంగళవారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి వారికి విద్యాబోధన చేశారు. అనంతరం చక్కగా బోధించిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం మౌనిక, గ్రామ పెద్దలు భగవంతు, రాజేశ్వర్‌రెడ్డి, అనంత్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్ రాజేశ్వరి, మాదవి పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన



మాట్లాడుతున్న షీటీం ఏఎస్సై శ్రీదేవి

మరికల్: మహిళలను వేదింపుల నుంచి రక్షించడమే షీ టీం లక్ష్యమని ఏఎస్ఐ శ్రీదేవి సూచించారు. మండలంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు బాలికలు, మహిళల రక్షణకోసం చేపడుతున్న షీటీం, బాల్యవివాహాలు, మూఢనమ్మకాలు, సైబర్‌నేరాలు తదితర అంశాలపై అవగాహన నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. పాఠశాల, కళాశాలలో కాని విద్యార్థినీయులను వేదింపులకు గురిచేసిన కఠిన చర్యలు ఉంటాయని, ఆపద వస్తే షీటీం పోలీసులను సంప్రదించాలని సూచించారు. హెల్ప్‌లైన్ నంబర్ 8712670398, 100కి కాల్ చేయాలన్నారు.